# జయాఫిలిమ్సువారి

రెండవ చిత్రం

## మ హా నం ద 1939

### తారాగణం

---

| | | |
|---|---|---|
| శ్రీమతి, కృష్ణవేణి | — | మహానంద |
| శ్రీయుత, అద్దంకి | — | శివ |
| ,, పారుపల్లి | — | ఇంద్ర |
| ,, కుంపట్ల | — | జంబుకేశం |
| ,, పులిపాటి | — | నారద |
| ,, వి. కోటీశ్వరరావు | — | దేవక |
| ,, కృత్తివెంటి సుబ్బారావు | — | దూల్చంద్ |
| శ్రీమతి, సుందరమ్మ | — | విశ్వమోహిని |
| ,, బాలసరస్వతి | — | తుంబ |
| ,, లలిత | — | సదానంద |
| ,, రమామణి | — | శచి |
| ,, దుర్గాకుమారి | — | పుష్పలావిక |

ఈ టాకీ గీతాలు హిస్ మాష్టర్ వాయిస్. రికార్డులలో వినండి.

# మహానంద

## సాంకేతిక శాస్త్రిజ్ఞులు

---

డైరక్టర్

టి. మార్కొని.

కవి

వారణాసి సీతారామశాస్త్రులు

---

సౌండ్

యం. బి. వాల్కే.

ఫోటోగ్రఫీ

కొట్నీస్.

---

మ్యూజికల్ డైరక్టర్

మాష్టర్. మోతీబాబు.

ఫిడేలు

సుబ్రహ్మణ్య దేవర

---

ఎడిటింగ్

వి. రామస్వామి.

ఆర్టు

ఘూడ్‌గావంకర్.

---

ప్రొడక్షన్ మానేజర్

డి. రామచంద్రరావు.

---

లెబొరెటరీ

జయాఫిలిమ్సు.

స్టూడియో

జయాఫిలిమ్సు.

# MAHANANDA (Synopsis.)

Trifles are, more often than not, the causes of catastrophic changes. Such is the case of Mother Parvathi and holy Ganges, the twin wives of Lord Shiva.

Enraged at the discourteous way in which the two wives fell to quarrelling even in his presence the Lord cursed them to be at once born to a prostitute mother on the earth.

How inconsiderate the quality of anger makes of even Gods !

All the city of Benares shared the bounty of Viswamohini the greatest of prostitutes. She was blessed by becoming the mother of the two Goddesses and they were called Mahananda (Parvathi) and Sadananda (Ganga.)

As they grew of age the mother yearned for hoarding up of immense wealth through Jambukesa her brother. He was the Agent-General of supplies.

One day when in worship of Shiva on the banks of the Ganges, Narada appeared and blessed Mahananda. But when she craved for 'Panchakshari,' she was denied it on the plea of her birth. This strengthened her resolve to obtain Shiva at any cost.

All the machinations of Viswamohini and her brother failed on both the girls.

Narada went to Swarga and kindled the love of Indra by his praise of the virtuous Mahananda. As iron to magnet he started to gratify his lust in spite of the warnings of Narada.

Narada's prayer to Shiva to save the unfortunate girls were heard in Kailas.

Narada and Thumbura the celestial musician conspired to teach Indra a lesson and they took the shapes of a beggar boy (Navarupa) and girl (Thumba) respectively.

Temple dancers and cunning overtures lured many a millionaire into Viswamohini's clutches only to be disappointed and deprived of their wealth in the end.

Then came Indra. Sadananda was presented as Mahananda. Thumba who joined their service persuaded her to accept him since no harm could befall her on account of the charmful ring she gave her. On the

sight of it Indra fell into sleep and Sadananda escaped unmolested.

Mahananda was beaten by her mother pitilessly that same evening for not obeying her and thrown into a dark cell. Thumba appeared there and urged her to accept him that gave her bangle made of a diamond. When Viswamohini heard of it she released her daughter from the prison.

Indra came to know of the deceipt played upon him and flew to Viswamohini's house in anger. Just then Mahananda was in her bath. He peeped in and for the outrage lost his sight. In agony he left for Kailas followed by Narada.

Jambuk and Thumba fell to fighting due to the former's misbehaviour and the latter was subjected to very bad treatment by Viswamohini. The sisters who protested to their mother were also treated to the same feast and all the three were pushed out of the house.

Lord Shiva granted sight to Indra on account of the pitiable appeals of Indrani. When the husband and wife left Kailas Narada appealed to Shiva to take back the holy mothers. He started for the earth.

Shiva came to Viswamohini's house in the guise of a Sadhu. He showed the diamond bangle. He got immediate admission.

But the girls were necked out. They rambled through the streets of Benares gathering men and women round them. At a convenient place Mahananda addressed them on the evils of prostitution. Viswamohini came on the spot in great glee only to be set on by the infuriated mob. The sisters saved her from their fury and all went home.

Mahananda was overjoyed at the sight of the Lord though in disguise and accepted him readily. She entertained him with her dance and music. Yet he was not satisfied. He started on his way. She followed him. He beguiled her on the way. Through hills and dales, snakes and tigers, rain and storms she suffered. She would not leave her quest. Nothing daunted her. Could she gain her object ?

***See it on the screen.***

# మ హా నం ద

కైలాసాచలంలో పరమేశ్వరుడు యోగనిష్ఠలో వుండగా గంగాపార్వతీదేవులు సమీపంలో చదరంగం మొదలు పెట్టేరాడడానికి. సప్తవ్యసనాల్లో ఫైకటి కదా జూదం. దాని ప్రభావంవల్ల యిద్దరు కీచులాట ప్రారంభించారు. యీ కలకలంవల్ల కన్ను దెఱచిచూసి నయప్రియాల చెప్పాడు కయ్యానికి దిగవద్దని. ద్యూతావేశ మెత్తినవారు వింటారా మరి! వల్లమాలిన కోపం వచ్చింది పతిమాట వినలేదని. శపించాడాయన పతిలేని (భోగం) కులంలో పుట్టండని.

పక్కా సాని వుంది కాశీపురంలో విశ్వమోహిని యని. ఆమెబిడ్డలైనా రిద్దరూను. పార్వతి మహానంద. గంగ సదానంద. ఆ సౌందర్యం వర్ణనాతీతం. శీలం అంతకన్నా! మనోవాక్కర్మల్లో మహాదేవుడే తన మగడని, పరపురుషులు సోదరులని ప్రతిజ్ఞపట్టింది మహానంద. అన్నివిషయాల్లో సదానంద అక్కకు నకలు! కానీ, చిరచిరలాడే చిచింద్రీ. వీరికి వయస్సురావడంకంటె ముందుగానే మొదలుపెట్టింది విశ్వమోహిని కులాచారం వంటూ బేరాలు దేవడం. కన్నెవుందంటే యేరోజుల్లోనైనా వుందిగా గిరాకీ. జంబుకేశంవని వున్నాడు ముసలి సాని సహోదరుడు కొక్కిరాయి. వుద్యోగం విటబృందాన్ని రవాణా. సరసులు దొరకకుంటే గుళ్లలోని పురుష విగ్రహాలకైనా భోగస్త్రీల శయ్యాసౌఖ్య మివ్పించాలని పుర

పొరలాడే బుద్ధిశాలి. ఇంతకథా లోకసంచారి నారదమహర్షి
చూశాడు. సరాసరి స్వర్గంజేరి మహానందసౌందర్యం సౌశీల్యం
మహేంద్రునిముందు ప్రశంసిస్తాడు. వైభవంగలవారికి నైజ
మైనవలపు రేకెత్తగా నేను పరిక్షిస్తానంటాడు నిర్జరేశ్వరుడు.
చెడతావని లేచి యెకాయెకీ వెండికొండెక్కి విశ్వేశ్వరుని
దర్శిస్తాడు వీణామాని. అమాయికశంకరుడు తన పూర్వ
చర్యంతా యేకరువు పెడతాడు. భార్యావిరహం దుర్భరం
యెంతవానికీని. బైలుదేరాడు నారదముని అమరేంద్రుని
ఆగడానికి శాస్తి చేయించాలెనని. దైవంచేసినా వ్యభిచారం
తప్పే కాబట్టి, గుర్రపు ముఖంగల తుంబరుడూ తానూ
ఏమేషా కూడబలుక్కొని అన్నాచెల్లెండ్లై బిచ్చగాండ్లుగా
చేరుకుంటారు పట్నంలోకి. నారదుడు నవరూపుడుగానూ,
తుంబరుడు తుంబగానూ.

విశ్వేశ్వరాలయంలో దేవదాస్యం వుంది విశ్వమోహి
నికి. తనవెంటొచ్చింది. ఆటపాటలు సాగిస్తుంది బిడ్డల్నిదర్శి
వెంట నుంచుకొని. యీ సందర్భంలో మహానందను జూశాడు
ధర్మకర్త దూల్చందుసేటు. వాడు కోటీశ్వరుడు. కన్ను
గుట్టింది. ఇది కనిపెట్టిన విశ్వమోహిని మనసు పెరపెర
లాడింది.

దేవేశ్వరుడు, సేవకుడు, రత్నవర్తకులై కాశిచేరడం
జంబుకలవడం మహానంద నర్పించే యేర్పాటు తన సంభావన
దర్జాగా జరుగుతుండగా తుంబానవరూపులు ధర్మంవండీ
అంటూ చేరి చేయిజాపుతారు. తుంబ మహానంద సందానంద
లకు పనికత్తెగానూ, నవరూపు డింద్రునకు పనివాడుగానూ

నిర్ణయం వైపోయింది. అప్పకీ కథచెప్పడానికిల్లుచేరుతాడు ముందు తుంబతో జంబు.

ఇంట్లో విశ్వమోహిని దూల్చందుసేటువద్ద బయానా తీసుకుంటుంది మహానందను ధారపోస్తానని. శివసేవాధన్యురాలైన ఆ మహానందను సేటు కథీనం గమ్మని నయభయాల బోధిస్తుంది కులవృత్తి అంటూ, ముప్పై ఫలతులు ముట్టచెబుతా డంటూాను. యీ దుర్వాక్యాలు వినలేక మహాదేవుని పేర్కొంటుంది బిగ్గరగా మహానంద. సానులమర్యాద నిలుపుమంటుంది తల్లి. ససేమిరా అంటుంది కూతురు. యీ సందర్భాల్లో రకరకాల యాతనలు పెట్టింది ముసలితొత్తు. ప్రత్యక్షదైవతం కన్నతల్లి అని పొర్చుకుంటుంది మహానంద ఉత్తమోత్తమురాలు గాబట్టి. సదానందకూనూ యిట్లాగే చెప్పబోయింది తల్లి. యీమాట యింకోమాటు నావద్ద యెత్తితే ముఖం వాయగొడుతానంటుంది ఆమె ధూర్తురాలు కాబట్టి. యిట్లా జరుగుతున్నాయి లోగడదినాలు.

జంబువల్ల రత్నాలవర్తకుని మాట విని లావెక్కిపోతుంది ఆనందంతో విశ్వమోహిని. ఏం లాభం? క్షణికం. అంగీకరించదుగా మహానంద. తుదకు మోసానికి బూనుకున్నారు అప్పా తమ్ముడూను. రవ్వలబేరగా డొచ్చాడు యిట్లా అయితేనేం.

యీలోపల వైఖ చిత్రం. తుంబ సదానంద కొక వుంగరం విస్తుంది. పరులు ముట్టితే మూర్ఛిల్ల చేసేది ఆ వుంగరం. రాత్రి పడకగదిలోకి వేంచేస్తాడు రత్నవ్యాపారి మహాజోరుగా. తుంబ ఆశీర్వాదం ఫలించింది. గొడ్డల్లె పడి నిద్రపోతాడు

శృంగారాన్ని రెండుచేతులా పట్టి; సదానందే మహానందగ
హాంగుచేయడం పై మోసంలోని సారాంశం.

ఆ నాడు సాయంకాలం తన వొప్పందం చెల్లింపలేద
కొట్టి చీకటి కొట్లో నెట్టింది మహానందను తల్లి. రాత్రి తుం
మహానందను చేరి, వొక యుక్తి చెబుతుంది చెరతప్పడాని
రత్నకంకణం యిచ్చినవాని చెట్టబట్టమనేదే యుక్తి. ఆ కం
ణం శంకరునికి దప్ప అన్యులకు లేదు. తరువాత, అన్ని అ
కున్నట్లు జరిగాయి. ఒకటిరెండు రోజులిట్లా గమించాయి.

వజ్రభూషణుడు (రవ్వలసేటు) నవరూపునివల్ల తెలు
కుంటా డీ మోసము. ఉమ్మెత్తకాయ దిన్న కోతిలాగా గం
తేసి పోయి జలకం ఆడుతున్న మహానందను చూస్తాడు పొం
ఆమె తోకదొక్కిన తాచల్లె కస్సని లేచి గుడ్డివి కమ్మని శ
స్తుంది. సహస్రాక్షుడు గోలపెడుతూ సంహృతాక్షు డౌతా
నవరూపుడు నారదుడై శివసన్నిధికి చేరవేస్తా డింద్రుని. సా
పులు క్షణకోపులుగా.

బలాత్కరింపబూనిన జంబును, తుంబురుడై కల
విశ్వమోహినితో చాడీలు చెప్పుతుంటుంది తుంబ. ఉ
రూపంతా అప్పతో యథా తథంగా చెప్పి తుంబను, అ
వచ్చిన అక్కాచెల్లెండ్లను చెడబడ గొట్టి వీధిలోనికి నెట్టి తలు
మూసుకుంటా రిద్దరూను. వ్యభిచారం మానండనే ప్రతి
ధంతో పట్నంలో తిరుగుతారు ముగ్గురు. గొప్ప ఉపన్యా
చేస్తుంది మహానంద.

ఇంద్రాణి ప్రార్థనవలన ఇంద్రుని కటాక్షించి కన
లిస్తాడు ముక్కంటివేల్పు. దేవముని వేడ్కోలుతో తా

మహానందను పరిగ్రహించడానికి ప్రయాణమౌతాడు జంగమయ్యాగా పీఠం గదిలి. కూడావచ్చిన నవరూపుడు విశ్వమోహినికి పరిచయం గలిగిస్తాడు రత్నకంకణం వున్న సాధువని. తీసుక వస్తానని మహానందకోసం విశ్వమోహిని రాగా, సభవారు పట్టుకొని దేహశుద్ధి చేస్తారు. ఎల్లాగో మళ్లా ముగ్గురితో యింటికి చేరుకొంటుంది. సాధువు రత్నకంకణం చూపుతాడు. యీ లోపలనే అతని చూపులో రూపులో లీనమౌతుంది మహానంద. యిక ప్రపంచమే తెలియదామెకు. పతియేవేషంలో వున్నా పసిగట్టగలిగేది పతివ్రతామణి అంతరాత్మ. పురాణదంపతు లని పురాణాల్లోవున్నా, మన కథలో నవదంపతులైన వధూవరులు శయ్యామందిరంలోకి విజయం చేశారు. ఏమి చిత్రమో ఇంతటితో మారింది యీయన మనస్సు. స్వస్థానానికి వెళ్లాలన్నాడు పెళ్లికొడుకు. అడ్డంవస్తూన్న సిగ్గునుండి యెట్లో తెమల్చుకొని కూడావస్తా నన్నది కోకిలాలాపంతో కొత్త పెళ్లికూతురు. రాగలిగితే రమ్మన్నాడు. వెక్కిటే పరుగు కూడా ఆమె. అతడు సరిగ్గా మళ్లా కనిపిస్తే వొట్టు పెట్టండి. యిక శ్మశానాల్లోనేనా, ముండ్లల్లోనేనా నాథ, నాథ, అంటూ వెకటే దుముకు ఆ పసుపుబట్టలతో మహానంద. ఇందులో పాముల బుస లేనా పులుల గాండ్రింపు లేనా గాలివానల్లో పడి డీలుపోవడంవేనా యెన్ని కష్టాలున్నయో లోకంమీద అన్నీ అడ్డుకొన్నాయి దోవలో. హరిహరకష్టాలు పడ్డదంటే నమ్మండి. తుదకు చుట్టూ మంటలేర్పడ్డాయి. యిహ సహించుకోలేక పోయింది. నేనే పతిపదాయత్త నిశ్చలచిత్తనేని, ఓయి అగ్ని దేవ! నా పతిసన్నిధిలో

నన్ను చేర్చు మన్నది. బగ్గున మంట వచ్చింది. కన్నుమూ
తెరచి లోపల తన పడకగదిలో దిగింది. అక్కడ ఘీంకరి
న్నాడు భర్త. సంతోషంతో నమస్కరింప వచ్చింది. సం
హాంల్తో నిందవేశాడు. యిదేం కర్మంవ్రో భార్యంటె లోకు
ప్రతివానికీ. భయభక్తులతో పరీక్షించ మన్నది తనను. మం
చూశాడు మింగుమని. మంచినీళ్లలె తాగింది. శాంతంగా స
కోహా లింగం ఇచ్చాడు పతి ఇది పోతే ప్రాణం పోతు
దంటూను. దాచి వచ్చింది. ఏక శయ్యాగతులై నారు. కనుల
మూసిం దామె. క్షణం కాలేదు. యిల్లు బగ్గుమన్నది
లింగంవ్రో లింగంవ్రో అంటూ లేచాడు చెంగనా లేసు
ఆ మాయదారి జంగం. వణికిపోతూ తెస్తానని మంటలో దూకి
దా యిల్లాలు. అక్కా అక్కా అంటూ ఆక్రందిస్తూ వచ్చి
కూడా దూకింది తోడబుట్టిన సదానంద. బిడ్డలు బిడ్డలంటూ
పెడబొబ్బలు పెట్టింది విశ్వమోహిని. యింతా చూస నిండా
హర్షంతో నిబ్బరంగా నిప్పుల్లోకి నడుస్తాడాయన కాన నేర్చి
వారి కన్నులకు కానుకలిస్తూ. పార్వతీ పరమేశ్వరులు,గంగా దే
ప్రత్యక్ష మౌతారు మన కన్నులకు చల్లంగా.

నమః పార్వతీపతయే హరహర మహాదేవ.

శ్రీమత్పరదేవతాయై నమః

# మహానంద పద్యాలు

---



## మహానందః

రాగము - భాగేశ్వరి.

మ. మృగతృష్ణంబడి పోవు గొడ్డువలె నిన్నీ యొక్క యేగానికై
మగనా లాదల వంప సానులు చరింపం బూనుటం జేసి నిన్
భగవంతున్ స్మరియింప నాకిపుడు ప్రాప్తం బింత లేదాయెనే
తగునే వేశ్యలసృష్టిసేయ శ్రితనాథా విశ్వనాథప్రభూ.

రాగము - మాండు.

మ. అడియాసం బడి కాని పోని పనిసేయున్ జొత్తువే కాని యె
య్యెడలన్ రెండుదినాలపాటి దకటా యీ మేను దీనిన్ గడుం
గడు విశ్వాసము చేసి చేల వయి పాతొన్మత్తిలక్ష్మీశ్వరున్
విడనాడన్ దగు నమ్మ! శాశ్వతసుఖాప్తిన్ గాలితోఁ దన్నుచున్.

రాగము - సింహేంద్రమధ్యము.

మ. మన కాయంబులు తోలుతిత్తు లని యీ మాయాప్రపంచమ్ములో
క్షణమాత్రమ్ములు జీవితమ్ము లని యిచ్చ న్నమ్మఁగాలేక త
చ్చనకై తారెద వీవు నీటిబుడగల్ సంపత్తులాశించి పా
వనకల్యాణపరంపరావిభుని సేవాదూరవై తల్లిరో.

రాగము - అఠాణా

సీ. కనిపెంచి నినుఁ బెద్దఁగా నొనర్చినయామె
కిది దక్షిణ యని యీ నెంచినావె
యెల్లజీవులయందుఁ దల్లియే ప్రత్యక్ష
దైవత మ్మనుమాట దలఁపవలదె
పలుమాత్రముల కేపదోలఁగి సాఁకిన యమ్మ
బిడ్డ నీపాటి కోపింపఁజనదె
యీ శరీరమునకు హేతువెవ్వరో ముందుఁ
గంటివే యొకసారి కన్నువిచ్చి

గీ. అకట రాక్షసి యని తిట్ట నగునె నీకు
పూర్వదేవత యను బుద్ధి మఱఁగిపోవ
నింత నోటిగద్దరితన మెందు నేని
యూఁడువారికిఁ దగునేమొ యాడుమమ్మ.

రాగము - శ్రీ

మ. ఇటు దేవుం డనువాఁడు చావవలె నింతేకాక కైలాస ము
ద్భటకాలాగ్నులు పుట్టి బగ్గు మని లోకా లన్నియున్ భస్మమై
యటుపై సప్తసముద్రముల్ తెరలి భూమ్యాకాశముల్ రెండు నొ
క్కటియైపోవలె నా సుశీలము కళంకం బందఁగా నున్నచో.



మహేశ్వరుఁడు:

రాగము - కన్నడ.

ఉ. కరుణాదూరుఁడనై శపించితిని గంగాపార్వతీదేవు లి
ద్దఱుఁ బోరాడుటఁ జూచి వారి నల మర్త్యక్షోణిలో వేశ్యలై
నెటఁ బుట్టుం డని ఘోరదుస్సహాచరన్నిర్వేలరోషానల
జ్వర ముప్పొత్తిన నన్ను ముట్టికొని నెవ్వం బెట్టఁగా శారదా.

రాగము - బిలహరి.

సీ. ఈ దౌష్ట్యమునకుఁ గాదే నిన్నుఁ జెడఁగాల్పఁ
బ్రళయకాలాగ్ని చేఁ దులసిదేవి
యీ ధౌర్త్యమునకుఁ గాదే హేమకశిపుఁడు
పెడకేలు గట్టి నిన్నొట్టిగొనియె
నల గౌతమమహర్షి యలిగి నీ మేన్మను
దిలకింప రోఁతగాఁ దిట్టె నేల
యది యంత యేల నీ సంధుండవై నేఁడు
తల్లడిల్లుట కొందు తగవు గలదె.

గీ. అవిరతవ్యభిచారదుర్వ్యసన మత్తి
పరుగులెత్తెదవు ద్విపాదపశువువోలె
సిగ్గు సిగ్గులు గణియింప వింతలైన
నిత్యమదనమదావేశ నిర్జరేశ.

రాగము - శంకరాభరణము.

సీ. ననుఁజూడ రెవ్వరు గనరాదుగాఁ బోలుఁ
బూని యందఱిచెంత నేన యుందు
నిల్లువాఁకిలి యని యుల్లాడఁజాలక
కొండకోయున్న నుసిక గూర్చుకొంటి
నన్ని యైశ్వర్యంబు లదియుకాఁ దలపోసి
పొరలియాడుదునువిభూతిలోడ
భూతాలతోఁ బొత్తు వొసఁగింతుఁగాన నా
కాఁపురం బల వల్లకాటిలోన.

గీ. ఆశ్రితులకై విషంబైన నారగింతు
నస్థిలేకాని మఱియేమి యాస్తిలేదు

సాకుఁ దలిదండ్రు లనువారు లేకయున్న
నింతజగము నాదని సంచరింతు నెపుడు.



## విశ్వమోహిని:

రాగము - మోహన.

గీ. చక్కఁగాఁ దళతళలాడు చుక్కవోలె
దిద్ది యత్తరువాసనల్ దెసలఁ గ్రమ్మ
కులుకు లొలుక వాఁకిటఁ దళుక్కు రని మెరసి
నిలుచవలె నమ్మ కూతురా వెలవెలంది.

## నారదుఁడు:

రాగము - బేగడ.

ఉ. తేనియలోన మల్లసిలు తిన్నని మాధురి సాంద్రచంద్రికా
వేణికలోనఁ దేజరిలు విశ్వవికాసము పుష్పగంధని
శ్రేణికలోని సారరమ సిద్ధనిధానములోని గొప్ప వి
జ్ఞానములోని జీవకళ చాలి వెలింగెడు నామెరూపులో.

రాగము - కేదారగౌళ.

ఉ. లేశము లెక్కసేయవు నిలింపగణేశ్వర నా వచించు సం
దేశము దొల్లి యక్కతన నీకిటు లంధత గప్పె నింత యా
వేశము సిల్లునయ్య నరవిక్ జవిగొందువుగాక యింక నా
యాలోకరాళఫాలచలదీక్షణ తీక్ష్ణకృశానుదీధితుల్.



## ఇంద్రుఁడు:

రాగము - యమన్ కల్యాణి.

మ. ఇది యిల్లాలని వెట్టినారదుఁడు దానేమో ప్రశంసింప నె
మ్మది నట్టాడు తలంపులన్ బడి యసంభావ్య ప్రయత్నవ్యథా
పదవిన్ జొచ్చితి నీఁదఁబోవు నెడఁ ద్రావ నీరు లేదన్న ప
ల్కిదె కాఁబోలును సత్ప్రవర్తనము చీచీ సానులందుండునే.

## శచీదేవి:

రాగము - కేదారగౌళ.

మ. అనసూయాది మహాపతివ్రతలచే నత్యంతమున్ బుణ్య
సాధనమై భారతదేశమున్నయది నాథా యామహానందపా
వనురాలిందఱలోన నిత్య శివసేవాధన్యయౌఁగాన నా
మనవిన్ గైకొని యామె జోలికి ననున్ మన్నించి పోఁబోకుమా

## జంబుకేశం:

రాగము - మాల్కోసు.

గీ. పెద్దపక్షి యఱచినట్లు పిఱుగనవ్వ
తేలుగుణము పాముపగ తోడేలుబుద్ధి
జంగుఁబిల్లిచూపుగలిగి రంగుఁజూపు
విటుల సిరుల దిరుగఁబోఁత వేశ్యమాత.

# మహానంద పాటలు

## మహానంద:

రాగము - అసావేరి - తాళము - లావణి.

జయ విశ్వనాథ జయ విశ్వనాథ
జయ దేవదేవ పురారి
భగాతేశ దుఃఖనాశ భూంతకపాలి భవ శూలి
చేతోజాత విదారి శ్రీధర పాహి పాహి

రాగము - తిలంగ్ - తాళము - స్త్రితాల్.

వారణాసీ నిలయ దయామయ
చారురూపశంకర సదాశివ
కరుణమీరి జయహారతి గొనుమా
చరణదాసినని చూడుమా హర గిరీశ శివ

రాగము - మిశ్రమమాండ్ - తాళం లావణి

లీలాస్వరూప నాపై ఏల యింత కోపము
జాలిలేదా సమయమే కాదా
యేపాప చింతలేదే యీశ ప్రోపఁజూడనా

రాగము - జంఝూటి - తాళము - లావణి

ఆడి పాడి మానసమా సేవించు
నేఁడేకదే నీ విభుఁడు వేంచేసె
నెమలివై నడయాడి కొమరు కోయిలవై కూసి
సంసారాంబుధిలో ఆడిపాడి మానసమా సేవించు॥

## నారదుఁడు:

రాగము - అసావేరి - తాళము - త్రితాల్.

వాసిగాంచె నీదుభక్తి నిష్ఫలమానా సేవాసక్తి
వేగఫలించునారీ ॥ వాసి ॥

రాగము - భీంపలాస్ - తాళము - త్రితాల్.

కమలేక్షణ హరీ కమనీయవేషా కారుణ్యభూషా ॥ కమ ॥
ఫణిరాట్ఛయా మురారి ప్రమదారి వీరపరిహార ॥ కమ ॥

## పుష్పలావిక:

రాగము - పహాడి - తాళము - లావణి.

పూలో పూలో పూలో యమ్మ పూలో పూలు
మల్లెలు పొగడలు మరి విరజాజులు
మొల్లలు వలపుల గిరి మల్లికలు ॥ పూలో ॥
రాకే కొనకే రసికుల మనసుల రాగము గొలిపే ॥ పూలో ॥
రాణులతలపుల రాణలు నిలిపే రక్తాంభోజములు రాకే కొనకే
॥ పూలో ॥
గమగమలాడే కమ్మనిపూలు కామశరముల గాదసుపూలు ॥ పూలో ॥
కాముకులకు గావలె నీ పూలు ॥ పూలో ॥

## శచీదేవి:

రాగం - భైరవి - తాళము - లావణి.

త్రిపురారీ శివకారి కృపాజలధి శంభూ ॥ త్రి ॥
కావవె పతిభిక్ష కరుణ నొసఁగవె
నీవు వినా గతి నాకిల నేరీ
దేవగురూ శశిధారి ॥ త్రి ॥

స్వర్గనటి :

రాగము - దుర్గా. తాళము - దాద్రా.

సకియ చాల సుదినమె
వీఁడె నీమదనుఁడె నీకై తానె వలచెనె
ఘనుఁడె జగతీవిభుఁడె తలఁపవె
జాలమేల పదవె సెలవాయె
ప్రొద్దుపోయెనే లేవె చెలియ



తుంబ :

రాగము - పీలు - తాళము - లావణి.

కోరి కోరి వసించె గొప్పరాజు చేరి
తీరైన బాళిదేలి సైకొనఁగా
గౌరవమును జేయ సకియ
తారసిల్లుమా తల్లియాన కడగాన

రాగము - పహాడి - తాళము ఖేమాట.

మరచిపోతివా మామా చిన్నమామా
మాట నీతో మామ ॥ మర ॥
నీరూపు నీచూపు నిలబడి చూతూ ॥ మర ॥
ఆడవచ్చేవా నాతో ఆడవచ్చితి నీతో
ఆడ పాడ రావా మామా వేడుకొందు నిన్ను వీడలేరమామా ॥ మర ॥

## సాధువు:

రాగము - యమన్ కల్యాణి - తాళము - కేరబా

తెలియగాలేరుగదా యేమి బలోన్మాదపూర్ణులీభూమి. ॥ తెలి ॥
ఎగ్గుపీడి కనుగానఁగలేరు ఏతటికేమానో ॥ తెలి ॥
పరమశివుఁడీ యిలపైలేడా పరాధీనులర్ గావర్ రాడా
పాపచరితులీ జాడ తెలియ లేరుగదా యేమి. ॥ తెలి ॥



కోరస్

తుంబ, సదానంద, మహానందలు:

రాగము - భూపాలి - తాళము - కేరబా.

లేటిచూడు మీ వనశోభ
మహా: కోరికోరి రాదగదే ॥ లేటి ॥

సదా : మల్లీవల్లి
తుంబ : విూటిపూసె
మహా : కూయికూయని కోయిల గూసె
సదా : ప్రేమనినాద మిదే నే
తుంబ : రావేమి ! వినవేమి
ఆహా మృదుగీతీ
మహా : పాడఁగూడె మధుకర చేటీ తేటి శోభ కనవే
దాన్పై చేరి చేరి
మహా : హాయిహాయి యనవే తేటిచూడు విూవనశోభా ॥ తేటి

కోరస్

రాగము - మాండ్ - తాళము - లావణి.

తుంబ : జగమే
సదా : జగమే
మహా : జగమే
జగమేగా మాయ కనబోగా భ్రాంతియేలమిథ్యయిదేగా. ॥ జ
తుంబ : చింతామూయల కిది సెత్తావు
సదా : ధర్మము సత్యము తలఁపఁగ రెండే దైవమ్మని తెలియుండీ
మహా : మర్మమిఁకేలా మదిగైకొండీ మామనవి వినుఁడీ మనుఁడీ
॥ జ

# తుంబ నవరూపులు :

కోరస్

రాగము - పీలు - తాళము - కేరబా

చేయుండమ్మా ధర్మం చేయుండీ
నేయుండీ ముప్పేయుండీ ॥ చేయుం

తనువులు నిలుకడగావుసుమండీ ధర్మంబే తిరమండీ ॥ చేయు ॥
పరమతులారా మఱువక వినుఁడీ
గిరిజానాథుఁడె మననాథుండు
శాశ్వతుఁడండీ పావనులారా ॥ చేయు ॥
ధర్మమె తల్లి ధర్మమె తండ్రి
తన ధర్మంబే తగుగతియండీ
దాక్షిణ్యంబెదదలది మనండీ ॥ చేయండీ ॥
జయజయ గిరిశ జయ భూతేశ
జయ గౌరీశ శంకరయనుచు ధ్యానించండి సద్గతి గనుఁడీ ॥ చేయుం॥



నృత్యము

రాగము-పీలు తాళము-కేరబా.

జంబు: చెలియా నామీద కన్నెసి పోతివే
బలారె నామనసు జేజారై పోయెనే ॥ చెలి ॥
పుష్పలావిక: చెలువల వలపేమో తెలియులేవేల
జంబు: అలాగైతే కలిసిపోదాము రారాదా
పుష్పలావిక: నామనసులోనే ప్రేమ నిలిచిపోయెగా
జంబు: నీ తళుకులో నామనసు నిలిచిపోయెగా ॥ చెలి ॥